
ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేతారెడ్డి

ఓపెన్ జిమ్‌లను సద్వినియోగం చేసుకోండి

సైదాబాద్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): పార్కుల్లో ఏర్పాటు చేస్తున్న ఓపెన్ జిమ్‌లను సద్వినియోగం చేసుకోవాలని ఐఎస్‌సదన్ కార్పొరేటర్ జంగం శ్వేతారెడ్డి సూచించారు. బుధవారం సుబ్రహ్మణ్యం నగర్ కాలనీ పార్కులో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఆమె ప్రారంభించారు. త్వరలో డివిజన్‌లోని మరికొన్ని పార్కులలో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు ఎన్.ప్రసాద్ రావు, శేష గిరి రావు, సత్యనారాయణ రాజు, మాధవ రావు, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు తోట అమర్నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కాలనీవాసుల సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి

కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి చర్యలు

వనస్థలిపురం, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. హయత్‌నగర్ డివిజన్ ద్వారకామాయి నగర్‌లో కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి బుధవారం పర్యటించారు. కాలనీవాసుల ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చెస్తానని తెలిపారు. ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను సంబంధిత సిబ్బందితో త్వరితగతిన తొలగిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్.ప్రవీణ్‌కుమార్ గౌడ్, కాలనీవాసులు సురేందర్, అచ్చాలు గౌడ్, బ్రహ్మయ్య, వేణుగోపాల్, సుబ్బారావు, నాగేశ్వర్ రావులు పాల్గొన్నారు.


పద్మశాలీ కార్తీక వనమహోత్సవంలో చేనేత కార్మికుల సమాఖ్య కోర్ కమిటీ సభ్యుడు కర్నాటి మనోహర్ తదితరులు

పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి

మన్సూరాబాద్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): పద్మశాలీలు ఐక్యంగా ఉంటూ అన్ని రంగాల్లో, ముఖ్యంగా రాజకీయ రంగంలో రాణించాలని అఖిల భారత చేనేత కార్మికుల సమాఖ్య కోర్ కమిటీ సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం వైస్ చైర్మన్ కర్నాటి మనోహర్ సూచించారు. నాగోల్ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో వనస్థలిహిల్స్ పద్మశాలీ కార్తీక వనభోజన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నాటి మనోహర్, ఇతర పద్మశాలీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన దాండియా వంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో పద్మశాలీ మహిళలు, యువతీయువకులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. నాగోల్ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు కొండబత్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో కర్నాటి చంద్రకాంత్, సంఘం నాగోల్ కార్యనిర్వాహక అధ్యక్షుడు వనమాల వెంకటేశ్వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.


సదస్సు కరపత్రాలు, పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాగభూషణం, సభ్యులు

22న గీత వృత్తిదారుల రాష్ట్ర సదస్సు

మన్సూరాబాద్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): గీత వృత్తిదారుల సమస్యలపై ఈ నెల 22న బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో గీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నట్లు గీత పనివారల సంఘం రాష్ట్ర సమన్వయ కార్యదర్శి బొమ్మగాని నాగభూషణం తెలిపారు. ఈ సదస్సుకు సంబంధించిన కరపత్రాలు, పోస్టర్ల ఆవిష్కరణ బుధవారం గీత పనివారల సంఘం నాగోల్ శాఖ ఆధ్వర్యంలో స్థానికంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన నాగభూషణం మాట్లాడుతూ.. ఇటీవల చెట్టుమీద నుంచి జారిపడి మృతిచెందిన, గాయపడిన గీత కార్మికుల కుటుంబాలకు ప్రకటించిన రూ.13కోట్లను వెంటనే విడుదల చేయాలని అన్నారు. కల్లుగీత పారిశ్రామిక కార్పొరేషన్‌కు నిధులు కేటాయించడంతో పాటు కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. సొసైటీలు, టీఎఫ్టీలకు ఆర్థిక పరిపుష్టి కల్పించేలా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లాకు బడుగు, బలహీనవర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడిన ధర్మబిక్షం పేరు పెట్టాలని కోరారు. పై డిమాండ్లను సాధించుకునే విషయమై చేపట్టే గీత వృత్తిదారుల రాష్ట్ర సదస్సును గీత కార్మికులు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని నాగభూషణం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ నాగోల్ అధ్యక్షుడు రాజుగౌడ్, కట్ట ఈశ్వరయ్యగౌడ్, వృత్తి సంఘాల నాయకుడు బొడ్డుపల్లి కృష్ణ, ఉడతల మల్లేష్‌గౌడ్, ఆంజనేయులు గౌడ్, కె.యాదయ్య తదితరులు ఉన్నారు.


జనప్రియ అవెన్యూ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

జనప్రియ అవెన్యూ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

కొత్తపేట, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): కొత్తపేట డివిజన్ పరిధిలోని జనప్రియ అవెన్యూ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా టి.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా కృష్ణకిషోర్, నిర్వాహక కార్యదర్శిగా పృథ్వీధర్ రావు, కార్యదర్శిగా మధు, కోశాధికారిగా ఉదయభాస్కర్ వ్యవహరించనున్నారు. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులను సంప్రదించి అవెన్యూ వాసుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు.

● టీపీసీసీ ఇన్‌చార్జికి శుభాకాంక్షలు



ఇటీవల టీపీసీసీ ఇన్‌చార్జిగా నియమితులైన సచిన్ సవన్‌ను బుధవారం గాంధీభవన్‌లో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్

– సైదాబాద్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి)

ఇందిర స్ఫూర్తితో రేవంత్ పాలన

- టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి పారిజాతారెడ్డి
- ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

సరూర్‌నగర్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): నాటి ఇందిరాగాంధీ స్ఫూర్తితో నేడు తెలంగాణలో రేవంత్‌రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి అన్నారు. ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారం బడంగ్‌పేట్ చౌరస్తాలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిర చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బడంగ్‌పేట్ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పారిజాతారెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ రాజ్యం స్థాపన దిశలో పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ నాయకుడు వై.అమరేందర్‌రెడ్డి, కౌన్సిల్ కాంగ్రెస్ మాజీ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు బండారి మనోహర్, బాలూనాయక్, కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి, జంగయ్య, భాస్కర్‌రెడ్డి, విజయ్, జగన్, ఐలమ్మ, రమేశ్‌గౌడ్, అఫ్జల్, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సతీశ్‌గౌడ్, గిరి ముదిరాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దిల్‌సుఖ్‌నగర్‌లో..

చాదర్‌ఘాట్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారం దిల్‌సుఖ్‌నగర్‌లోని ఆమె విగ్రహానికి కాంగ్రెస్ గడ్డిఅన్నారం డివిజన్ అధ్యక్షుడు బద్దుల వెంకటేష్ యాదవ్, ఏ బ్లాక్ అధ్యక్షుడు సత్యనారాయణ, చైతన్యపురి డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ కె.శశిధర్‌రెడ్డి, కాసాని వేణుగోపాల్‌గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గణేష్ నాయక్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఇందిరాగాంధీ దేశ సమైక్యత కోసం చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గోవర్ధన్, బాబుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


బడంగ్‌పేట్‌లో ఇందిరాగాంధీ ఫ్లెక్సీకి నివాళులర్పిస్తున్న పారిజాతారెడ్డి తదితరులు

దిల్‌సుఖ్‌నగర్ చౌరస్తాలో..

దిల్‌సుఖ్‌నగర్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ గడ్డిఅన్నారం డివిజన్ అధ్యక్షుడు బద్దుల వేణుగోపాల్‌యాదవ్ ఆధ్వర్యంలో దిల్‌సుఖ్‌నగర్ చౌరస్తాలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కె.సత్యనారాయణ, కె.శశిధర్‌రెడ్డి, సునిల్‌బాబు, వేణు, గణేష్, గోవర్ధన్‌బాబు, విజయ్, సాయికుమార్, సురేష్, వెంకటేష్‌చారి, జితేందర్, వేణు, డేనియల్, యాదయ్య, లక్ష్మీనారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీభవన్‌లో..

చంపాపేట, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): టీపీసీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో నాంపల్లిలోని గాంధీభవన్‌లో బుధవారం స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందిరా గాంధీ చిత్రపటానికి ఆయనతో పాటు పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గడ్డిఅన్నారం కాంగ్రెస్ నేతలు వెంకటేష్ యాదవ్, శశిధర్‌రెడ్డి తదితరులు


కేక్ కట్ చేసి నాయకులకు తినిపిస్తున్న వేణుగోపాల్‌యాదవ్


ఇందిరాగాంధీ ఫ్లెక్సీకి నివాళులర్పిస్తున్న టీపీసీ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ తదితరులు

ఏరియా ఆస్పత్రి అభివృద్ధికి చర్యలు

- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

వనస్థలిపురం, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): వనస్థలిపురం ఏరియా ఆస్పత్రి అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. బుధవారం వనస్థలిపురం ఏరియా ఆస్పత్రిని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆస్పత్రికి ప్రతి రోజూ సుమారు 15వందల మంది రోగులు రావడంతో ఆసుపత్రి రద్దీగా మారిందన్నారు. రోగుల అవసార్థం గత మూడు నెలల క్రితం సీటీ స్కాన్ యంత్రం మంజూరు చేయించామని, ఈ యంత్ర నిర్వాహణ కోసం ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మ్‌ను ఏర్పాటు చేయాలని విద్యుత్ ఏఈకి ఎమ్మెల్యే ఫోన్ చేసి ఆదేశించారు. త్వరలోనే ప్రజలకు సీటి స్కాన్ అందుబాటులోకి తీసుకవస్తామని అన్నారు. ఆస్పత్రిలో రోగుల కోసం ఏర్పాటు చేసే లిఫ్ట్ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. ఆస్పత్రి ప్రాంగణంలో ఫార్మసీ, రక్త నమూన సేకరణ కోసం కేటాయించిన స్థలంలో జరుగుతున్న పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఆస్పత్రిలో సరిపడ మందులు లేకపోవడంతో సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగులకు మందుల కొరత లేకుండా నిరంతరం మందులు అందుబాటులో ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు దామోదర్, జయమాల, రాజన్, అనిల్‌కుమార్, వినయ్‌కుమార్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అరవింద్ రెడ్డి, రవికుమార్, శ్రీధర్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


వైద్యులతో మాట్లాడి సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

జంక్షన్లు, ఫ్లైఓవర్ల సుందరీకరణకు చర్యలు


బైరామల్‌గూడలోని ఫ్లైఓవర్ వద్ద గ్రీనరీని పరిశీలిస్తున్న జడ్‌సీ

ఎల్బీనగర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఎల్బీనగర్ పరిధిలోని జంక్షన్లు, ఫ్లైఓవర్ల సుందరీకరణకు చర్యలు చేపట్టినట్లు జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. ఎల్బీనగర్ పరిధిలోని చింతలకుంట, బైరామల్‌గూడ ప్రాంతాలలో చేపట్టిన సుందరీకరణ, అభివృద్ధి పనులను బుధవారం అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. చింతలకుంటలోని స్టూడియో ఐల్యాండ్‌లో చేపట్టనున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. బైరామల్‌గూడ ఫ్లైఓవర్ వద్ద చేపట్టిన గ్రీనరీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా ఫ్లైఓవర్ కింద ఏర్పాటు చేయనున్న క్రీడా స్థలాల ఏర్పాటు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ ఎస్ఈ అశోక్‌రెడ్డి, ఉపకమిషనర్ మల్లికార్జున్‌రావు, యూబీడీ డిప్యూటీ డైరెక్టర్ అన్నపూర్ణ, ఎల్బీనగర్ ఈఈ కార్తీక్, డీఈ రవీ తదితరులు పాల్గొన్నారు.

కోఆపరేటివ్ సొసైటీ ఫార్మేషన్ డే


సభ్యులకు జ్ఞాపికలను అందజేస్తున్న శ్రీనాథ్

రంగారెడ్డి జిల్లా కోర్టులు, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా కోర్టులో మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ ఫార్మేషన్ డేను బుధవారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ న్యాయవాది, మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ ఏట మహేష్‌కుమార్, సుశీల, సీనియన్ న్యాయవాదులు బర్ల సునీత, సత్యనారాయణరెడ్డి, భరత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'కుల దురహంకార దాడులపై కఠినంగా వ్యవహరించాలి'

మన్సూరాబాద్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): కులం పేరుతో దూషిస్తూ దాడులు, హత్యలకు పాల్పడుతున్న వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కేవీపీఎస్(కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ శరత్, సీపీఎం ఎల్బీనగర్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య డిమాండ్ చేశారు. ఎర్రంపల్లిలో రాజశేఖర్ అనే దళిత యువకుడి హత్యను ఖండిస్తూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఎల్బీనగర్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రకాశ్ శరత్, ఎల్లయ్య మాట్లాడుతూ.. కులాంతర వివాహం చేసుకున్నాడని ఎర్రంపల్లికి చెందిన దళితుడైన రాజశేఖర్‌ను అమ్మాయి తండ్రి కిడ్నాప్ చేసి హత్యచేయడం కుల దురహంకారానికి నిదర్శనమని, రాజశేఖర్ హత్యకు కారకులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి కఠినంగా శిక్షించడంతో పాటు మృతుడి కుటుంబానికి రూ.50లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో కేవీపీఎస్ సభ్యులు గంధం మనోహర్, సీపీఎం నాయకులు సీహెచ్ మల్లేష్, వెంకటయ్య, ఊరె రమేష్ తదితరులు ఉన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న కేవీపీఎస్, సీపీఎం నాయకులు

'డిసెంబరు 3లోగా దివ్యాంగులకు సహాయ పరికరాలను పంపిణీ చేయాలి'

చాదర్‌ఘాట్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): ఎంపిక చేసిన లబ్ధిదారులైన దివ్యాంగులకు డిసెంబరు 3లోగా సహాయ పరికరాలను పంపిణీ చేయకపోతే దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని కమిటీ హెచ్చరించింది. ఈ మేరకు రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు కె.వెంకట్, గౌరవ అధ్యక్షుడు టి.వరమ్మ, ప్రధాన కార్యదర్శి అడివయ్య, కోశాధికారి ఆర్.వెంకటేష్‌తో కూడిన బృందం బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఉచితంగా సహాయ పరికరాలు పంపిణీ చేసేందుకు లబ్ధిదారుల ఎంపిక కోసం 2025 జూన్ 6న నోటిఫికేషన్ విడుదల చేసిన విషయాన్ని వారు గుర్తు చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో 16 రకాల సహాయ పరికరాల కోసం వేలాది మంది దరఖాస్తు చేసుకోగా 7,920 మంది లబ్ధిదారులను జిల్లా స్థాయిలో ఎంపిక చేశారని తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక జరిగి నెలలు గడుస్తున్నా సహాయ పరికరాలను పంపిణీ చేయడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం లబ్ధిదారులకు సహాయ పరికరాల పంపిణీకి తేదీని ఖరారు చేయాలని వారు డిమాండ్ చేశారు.

సాయి గణేష్‌నగర్‌లో పార్కు స్థలాన్ని కాపాడిన హైడ్రా


కబ్జాకు గురైన స్థలంలో ఎక్స్‌కవేటర్‌తో కూల్చివేతలు చేపట్టిన హైడ్రా అధికారులు

చంపాపేట, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): హస్తినాపురం డివిజన్‌లోని సాయి గణేష్‌నగర్ కాలనీలో బుధవారం హైడ్రా అధికారులు, సిబ్బంది కబ్జాకు గురైన 450గజాల పార్కు స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. 1979లో 176ప్లాట్లతో కాలనీలో లేఅవుట్ చేశారు. ఆ సమయంలో కాలనీలో పార్కు కోసం 450గజాల స్థలంను కేటాయించారు. ఇటీవల కొందరు పార్కు స్థలంను కబ్జా చేసి నిర్మాణం చేపట్టారు. కాలనీ ప్రతినిధులు ఇటీవల హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. పార్కు స్థలంలో చిన్నగదితో అక్రమ నిర్మాణం ఉన్నట్లు అధికారులు నిర్ధారించుకున్నారు. బుధవారం హైడ్రా అధికారులు, సిబ్బంది కాలనీకి చేరుకొని పార్కు స్థలంలో అక్రమంగా నిర్మించిన గదితో పాటు గోడను ఎక్స్‌కవేటర్ సాయంతో కూల్చివేశారు. హైడ్రా అధికారులు, సిబ్బందికి కాలనీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

హుక్కా సెంటర్‌పై పోలీసుల దాడి

- ఎన్‌టీఆర్‌నగర్‌లో ముగ్గురి అరెస్ట్


నిందితులు, హుక్కా పాట్స్ పైపులు, ఫ్లేవర్ బాక్సులు

కొత్తపేట, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఎన్‌టీఆర్‌నగర్‌లో అక్రమంగా నిర్వహిస్తున్న హుక్కా సెంటర్‌పై ఎల్బీనగర్ పోలీసుల దాడి చేసి ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. ఎస్‌హెచ్ఓ వినోద్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సరూర్‌నగర్‌కు చెందిన కలాల్ మోహన్(25) ఎన్ఆర్‌నగర్‌లో ఎలాంటి అనుమతి లేకుండా వైట్ కప్ కేఫ్ హుక్కా సెంటర్‌ను నిర్వహిస్తున్నాడు. బుధవారం మధ్యాహ్నం పోలీసులు ఆ హుక్కా సెంటర్‌పై దాడి చేసి కలాల్ మోహన్, రాజీవ్‌గాంధీనగర్‌కు చెందిన వెయిటర్ సాయికుమార్(25), ఎన్‌టీఆర్‌నగర్‌కు చెందిన క్లీనర్ సీహెచ్ ప్రశాంత్ చారిలను అరెస్టు చేశారు. 6 హుక్కా పాట్స్ పైపులు, 4 హుక్కా ఫ్లేవర్ బాక్సులు స్వాధీనం చేసుకున్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న జేఎన్‌టీయూ ప్రొఫెసర్ శోభారాణి తదితరులు

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలి

- జేఎన్‌టీయూ ప్రొఫెసర్ శోభారాణి

అబ్దుల్లాపూర్‌మెట్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత తప్పక పాటించాలని జేఎన్‌టీయూ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్, ప్రొఫెసర్ డాక్టర్ శోభారాణి సూచించారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం గుంతపల్లిలోని అవంతి ఫార్మసీ కళాశాలలో 64వ జాతీయ ఫార్మసీ వీక్ వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఎన్‌టీయూ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్, ప్రొఫెసర్ డాక్టర్ శోభారాణి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రొఫెసర్ శోభారాణి మాట్లాడుదూ ఫార్మరంగంలో ఫార్మసిస్టుల ప్రాముఖ్యతను వివరించారు. ఎన్ఎస్ఎస్ శిబిరాల్లో విద్యార్థులు పాల్గొని రక్తదానం, ఆరోగ్యంపై ప్రజలకు అవగాహక కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజ్‌కమల్, హెచ్ఓడీ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మలక్‌పేట ఏరియా ఆస్పత్రిలో పండ్లు, దుప్పట్లు పంపిణీ


మహిళకు దుప్పటి, పండ్లు అందజేస్తున్న బురుగు కృష్ణ

చాదర్‌ఘాట్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): భగవాన్ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని మలక్‌పేట ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ప్రసూతి మహిళలకు శ్రీసత్యసాయి సేవా సమితి దిల్‌సుఖ్‌నగర్ కమిటీ ఆధ్వర్యంలో పండ్లు, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రతినిధులు బురుగు కృష్ణ, రమణారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మానవ సేవే పరమావధిగా ప్రతి ఒక్కరు అలవరచుకోవాలని ఈసందర్భంగా వారు సూచించారు.


దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల కల్యాణోత్సవంలో పాల్గొన్న చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి తదితరులు

ఘనంగా దుర్గామల్లేశ్వరస్వామి కల్యాణం

ఎల్బీనగర్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆర్‌కేపురం ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో దుర్గా మల్లేశ్వరస్వామి శాంతి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ తలాటి రమేష్ నేత ఆధ్వర్యంలో జరిగిన ఈ కల్యాణోత్సవంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి, ఆలయ అధికారి ఉమ, ధర్మకర్త మండలి సభ్యులు బొడ్డుపల్లి మహేందర్, సాయికుమార్, దుర్గప్రసాద్, మంచుకొండ శ్రీనివాస్, అన్నపూర్ణ, ఉమా, విజయలక్ష్మీ, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, జగని రమేష్, రాజశ్రీరామారావు, భరద్వాజ్, హరీష్, హేమాద్రి శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

● ఘనంగా అయ్యప్ప పడిపూజ



బడంగ్‌పేట్‌లో మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజా కార్యక్రమానికి మాజీ మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి దంపతులు హాజరయ్యారు. పలువురు అయ్యప్ప భక్తులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

– సరూర్‌నగర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి)